క్లుప్తంగా

మల్లన్న సేవలో ఎమ్మెల్యే శిల్పా


ఎమ్మెల్యేకు జ్ఞాపికను అందజేస్తున్న అధికారులు

శ్రీశైలంటెంపుల్: శ్రీశైల శ్రీభ్రమరాంబామల్లికార్జునస్వామివార్లను శ్రీశైలం ఎమ్మెల్యే శిల్పా చక్రపాణిరెడ్డి సోమవారం వేకువజామున దర్శించుకున్నారు. వీరికి ప్రధానాలయ రాజగోపురం వద్ద దేవస్థానం అధికారులు, అర్చకులు ఆలయ మర్యాదలతో ఆహ్వానం పలికారు. అనంతరం వీరు స్వామివారికి రుద్రాభిషేకం, అమ్మవారికి కుంకుమార్చన తదితర ప్రత్యేక పూజలు నిర్వహించుకున్నారు. అనంతరం అమ్మవారి ఆశీర్వచన మండపంలో అర్చకవేదపండితులు ఆశీర్వచనాలు పలుకగా, అధికారులు స్వామివార్ల శేషవస్త్రాలు, జ్ఞాపిక, లడ్డూప్రసాదాలను అందజేశారు.

ప్రజలంతా జగనన్న వెంటే


మాట్లాడుతున్న వైఎస్సార్‌సీపీ మండలాధ్యక్షుడు రామలింగేశ్వరరెడ్డి

పాములపాడు: రాష్ట్రంలో ప్రజలంతా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి వెంటే ఉన్నారని వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు రామలింగేశ్వరరెడ్డి అన్నారు. సోమవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా రాజకీయ పార్టీలు, కుల మతాలు, వర్గాల అతీతకంగా సంక్షేమ పథకాలు అందించిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే దక్కిందన్నారు. ఎన్నికలప్పుడు మాత్రమే కనిపించేలా కాకుండా ఎన్నికల్లో గెలుపొందిన ఎమ్మెల్యేలను సైతం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం ద్వారా ప్రతి గ్రామంలో, ప్రతి ఇంటిని సందర్శించి ప్రజా సమస్యలు తెలుసుకుని, పరిష్కరించే విధంగా చేసిన ఘనత సీఎంకే దక్కిందన్నారు. సమావేశంలో తుమ్మలూరు సర్పంచు వరప్రసాద్, వైఎస్సార్‌సీపీ నాయకులు వెంకటేశ్వరరెడ్డి, బంగారం, శేఖర్, నాగేషులు, ఈశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

కలసికట్టుగా పనిచేస్తాం


బైరెడ్డి సిద్ధార్థరెడ్డి, ఇన్‌చార్జ్ డాక్టర్ సుధీర్‌ను కలిసిన నాయకులు

జూపాడుబంగ్లా: వచ్చే ఎన్నికల్లో కలసికట్టుగా పనిచేస్తామని మండలానికి చెందిన వైఎస్సార్‌సీపీ నాయకులు స్పష్టం చేశారు. వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ నూతన ఇన్‌చార్జ్‌గా నియమితులైన డాక్టర్ దారా సుధీర్‌ను సోమవారం శాప్‌చైర్మన్ బైరెడ్డి సిద్ధార్థరెడ్డి గృహంలో కలిశారు. పార్టీ జిల్లా జాయింట్ సెక్రెటరీ కోసిక తిరుమలేశ్వరరెడ్డి, పార్టీ జేసీఎస్ మండల అధ్యక్షుడు నాగార్జునరెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు కృష్ణారెడ్డి, పార్టీ యువనాయకుడు కోసిక తరుణ్‌కుమార్‌రెడ్డి తదితరులు మండలంలోని రాజకీయ పరిణామాలను వారికి వివరించారు.

కులగణనను వేగవంతం చేయండి


ముసలిమడుగులో కులగణన సర్వేను తనిఖీ చేస్తున్న ఎంపీడీఓ మేరి

కొత్తపల్లి: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కులగణనను గ్రామ వలంటీర్లు వేగవంతం చేయాలని ఎంపీడీఓ మేరి సూచించారు. సోమవారం గోకవరం, ముసలిమడుగు, శివపురం, కొత్తపల్లి గ్రామాలలో జరుగుతున్న కులగణన సర్వేను తనిఖీ చేశారు. ఆమె మాట్లాడుతూ మండలంలో 11 గ్రామ సచివాలయాల పరిధిలో కులగణన జరుగుతోందన్నారు. ప్రస్తుతం 15 శాతం సర్వే గ్రామ వలంటీర్లు పూర్తి చేశారన్నారు.

అన్ని క్లస్టర్లలో సర్వే పూర్తవ్వాలి

మహానంది: సచివాలయం సిబ్బంది కులగణన సర్వే త్వరితగతిన పూర్తి చేయాలని ఎంపీడీఓ శివనాగజ్యోతి సూచించారు. సోమవారం ఆమె మాట్లాడుతూ ఇప్పటికీ 17 క్లస్టర్ల పరిధిలో సర్వే ప్రారంభం కాలేదన్నారు. సర్వే మొదలుకాని క్లస్టర్ల పరిధిలో స్టార్ట్ చేయాలని సూచించారు.

ఓంకారేశ్వరుడికి రుద్రాభిషేకం

మహానంది: బండిఆత్మకూరు మండలంలోని ఓంకార సిద్ధేశ్వర స్వామి వారికి సోమవారం విశేష పూజలు నిర్వహించారు. అయోధ్య బాలరాముడి ప్రతిష్ఠ మహోత్సవం సందర్భంగా ఓంకార క్షేత్రంలో కొలువైన శ్రీ గంగా ఉమా సమేత ఓంకార సిద్ధేశ్వరస్వామికి తెల్లవారుజామున మహాన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకం, పంచామృతాభిషేకం, సుగంధ ద్రవ్య అభిషేకం ప్రత్యేక అలంకరణ కార్యక్రమాలు చేపట్టారు. ఆలయ ట్రస్ట్‌బోర్డు చైర్మన్ విశ్వనాథ రెడ్డి, ఈఓ నాగప్రసాద్ ఆధ్వర్యంలో విశేష పూజలు నిర్వహించారు. స్థానిక కాశిరెడ్డినాయన అన్నప్రసాద వితరణ కేంద్రం వద్ద భక్తులు అన్న ప్రసాదాలు స్వీకరించారు.

అంతా రామమయం

- గ్రామాల్లో ఆధ్యాత్మిక శోభ
- దేవాలయాల్లో ప్రత్యేక పూజలు
- ఊరూరా అన్నదాన కార్యక్రమాలు
- మహానందిలో వైభవంగా సీతారాముల కల్యాణం

మహానంది: అయోధ్య రామమందిరంలో బాలరాముని విగ్రహ ప్రతిష్ఠ నేపథ్యంలో సోమవారం పట్టణాలు, గ్రామాలు రామ నామ స్మరణతో మారుమోగాయి. అన్ని దేవాలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. మహానందిలో కొలువైన శ్రీ సీతా సమేత రాములవారికి కళ్యాణోత్సవం వైభవంగా జరిగింది. అయోధ్యలో బాలరాముడి ప్రతిష్ఠోత్సవాన్ని పురస్కరించుకుని స్థానిక కల్యాణ మండలంలో సీతారాముల వారిని వివిధ రకాల పుష్పాలతో విశేషంగా అలంకరించారు. ఆలయ ట్రస్ట్‌బోర్డు చైర్మన్ కొమ్మా మహేశ్వరరెడ్డి, ఈఓ కాపు చంద్రశేఖర్‌రెడ్డిల ఆధ్వర్యంలో వేదపండితులు రవిశంకర అవధాని, నాగేశ్వరశర్మ, అర్చకులు గణపతి పూజ, పుణ్యాహవాచనం, సీతారాముల వారికి అక్షింతల సమర్పణ, మాంగళ్య ధారణ క్రతువులను శాస్త్రోక్తంగా చేపట్టారు. అయోధ్య కరసేవకులను సన్మానించి శ్రీ కామేశ్వరీదేవి, శ్రీ మహానందీశ్వర స్వామి వారి ప్రసాదాలు పంపిణీ చేశారు. అంతకు ముందు మహానందిలోని పార్వతీపురం, ఈశ్వర్‌నగర్ కాలనీలకు చెందిన చిన్నారులు రాముడు, సీత, తదితర వేషధారణలతో ర్యాలీ నిర్వహించారు. అలాగే తిమ్మాపురం, గాజులపల్లె, అబ్బీపురం తదితర గ్రామాల్లో ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టారు. గాజులపల్లెలోని శ్రీదేవి, భూదేవి సహిత శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అయోధ్య రాముడి చిత్రపటాన్ని ఊరేగించారు.

కిక్కిరిసిన ఆలయాలు

శ్రీశైలంప్రాజెక్ట్: శ్రీశైలం ప్రాజెక్ట్‌లోని అన్ని ఆలయాలలో ప్రత్యేక పూజలు జరిగాయి. శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయం, శ్రీరామాలయం, శ్రీవాసవికన్యకాపరమేశ్వరి ఆలయాలలో భక్తులు కిక్కిరి


తాటిపాడులో సీతారామలక్ష్మణ ఆంజనేయ స్వామి విగ్రహాలకు పంచామృతాభిషేకం

శారు. జై శ్రీరామ్ అంటూ శ్రీరామ స్మరణతో ఆలయ పరిసరాలు మారుమోగాయి. శ్రీసరస్వతి శిశుమందిరంలో వక్తలు రామాలయ ప్రతిష్ఠను వివరించారు.

దృఢ సంకల్పంతో ఆలయన నిర్మాణం

నందికొట్కూరు: దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ దృఢ సంకల్పంతో అయోధ్య రామమందిర నిర్మాణం పూర్తయిందని మున్సిపల్ చైర్మన్ దాసి సుధాకర్‌రెడ్డి అన్నారు. పట్టణంలో బాలరాముడి ప్రాణప్రతిష్ఠ సందర్భంగా ప్రధాన రహదారి, పురవీధుల వెంట సోమవారం రామనామం మారుమోగింది. పట్టణంలోని వీధులు భక్తులతో నిండిపోయాయి. జైశ్రీరామ్, జైశ్రీరామ్ అంటూ భక్తులు నినాదాలు చేశారు. పట్టణమంతా రామమయంతో నిండిపోయింది. రాజవీధిలోని రామాలయం నుంచి వేద మంత్రోర్చన, మంగళ వాయిద్యాలతో వాహనంపై ఉత్సవ విగ్రములను భక్తులు ఊరేగింపు నిర్వహించారు. చిన్నారులు సీతారాముల వేషధారణ ఆకట్టుకుంది. వీధుల వెంట మహిళలు ముగ్గులు వేశారు. అలాగే పట్టణ నిరాశ్రయులకు మున్సిపల్ చైర్మన్ అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు ఉపేంద్రారెడ్డి, శ్రీకాంత్, ఆర్ట్ శ్రీను, కుర్వ శ్రీను, విజ్జి, భక్తులు పాల్గొన్నారు.

వైభవంగా సీతారాముల కల్యాణం

నందికొట్కూరు రూరల్ : మండలంలోని మల్యాల గ్రామంలో సీతారాముల కళ్యాణాన్ని గ్రామస్తులు వైభవంగా నిర్వహించారు. సీతారాముల విగ్రహాలను ప్రత్యేక అలంకరణ చేసి భక్తుల నడుమ కల్యాణాన్ని నిర్వహించారు.

పరవశించిన భక్తజనం


యర్రగూడూరులో కళ్యాణ మహోత్సవానికి హాజరైన భక్తులు

జూపాడుబంగ్లా: అయోధ్య రామమందిరంలో బాలరాముని విగ్రహ ప్రాణప్రతిష్ఠను పురస్కరించుకొని మండలంలోని వివిధ గ్రామాల్లో రామభక్తులు రామనామాన్ని జపిస్తూ ఆద్యంతం భక్తిపారవశ్యంతో పరవశించిపోయారు. తూడిచెర్ల, తాటిపాడు గ్రామంలో శ్రీవీరభద్రస్వామి సేవా సమితి ఆధ్వర్యంలో సీతారాముల వారి కల్యాణాన్ని కనుల పండువగా నిర్వహించారు. అనంతరం అయోధ్య రామమందిరంలో బాలరాముని విగ్రహప్రాణప్రతిష్ఠ వేడుకలను టీవీల్లో ప్రత్యక్ష ప్రసారాన్ని చూసి రామభక్తులు పరవశించిపోయారు. పారుమంచాల గ్రామంలోని రామాలయంలో శ్రీనివాసరెడ్డి, పీఎం నాగిరెడ్డి ఆధ్వర్యంలో అర్చకులు వేదమంత్రాలతో హోమాధికార్యక్రమాలతో స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. సాయంత్రం సీతారాముల వారి కళ్యాణం, గ్రామోత్సవం నిర్వహించారు.

గ్రామాల్లో ర్యాలీలు

పాములపాడు: మండలంలోని అన్ని గ్రామాల్లో భక్తులు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. జెండాలు చేత బూని గ్రామంలోని పుర వీధుల వెంట ర్యాలీ నిర్వహించారు. అయోధ్యలో జరిగే ప్రాణ ప్రతిష్ఠ కార్యక్రమాన్ని ప్రజలంతా తిలకించేందుకు స్క్రీన్‌లు ఏర్పాటు చేశారు. పలు గ్రామాల్లో కళ్యాణ మహోత్సవాన్ని కనుల పండువగా నిర్వహించారు.

ఆత్మకూరులో శ్రీరాముడి శోభాయాత్ర

ఆత్మకూరు: పట్టణంలో శ్రీరామజన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్ట్ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన శ్రీరామశోభాయాత్రకు భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. ఈ యాత్ర అయ్యప్ప స్వామి దేవా


తాటిపాడులో సీతాలక్ష్మణాంజనేయస్వామి సమేత రాములవారు

లయం వద్ద బీజేపీ మైనార్టీ మహిళా మోర్చా జాతీయ సభ్యురాలు మోమిన్ షబానా జెండా ఊపి ప్రారంభించారు. భక్తులు బైక్ ర్యాలీ నిర్వహించారు. శోభాయాత్రలో చిన్నారుల శ్రీరామవేషధారణ ఆకట్టుకుంది. మండలంలోని బాపనంతపురం గ్రామంలో శ్రీసీతారాముల కల్యాణ మహోత్సవం కనుల పండువగా జరిగింది.

ఊరూరా రామ నామ జపం

మిడుతూరు: అయోధ్య రామయ్య విగ్రహ ప్రాణ ప్రతిష్ఠమహోత్సవాన్ని పురస్కరించుకొని సోమవారం మండలంలోని అన్ని గ్రామాల్లో ప్రజలు భక్తిశ్రద్ధలతో రామ నామ జపం జపించారు. సుంకేసుల గ్రామంలో శ్రీ దత్త ఆశ్రమ వ్యవస్థాపకులు మల్లికార్జునరావు ఆధ్వర్యంలో రామ నామ సంకీర్తన, హనుమాన్ చాలీసా పారాయణంతోపాటు రామయణ విశిష్టతను భక్తులకు వివరించారు. జలకనూరులో వేదపండితులు


సుంకేసుల గ్రామంలో దీపోత్సవం నిర్వహిస్తున్న మహిళలు

కిశోర్ కుమార్ శర్మ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం భక్తులకు ప్రసాదవితరణ చేపట్టారు. మిడుతూరులో పురవీధుల గుండా రామ నామ సంకీర్తనతో శోభాయాత్ర చేపట్టారు.


ఆత్మకూరులో శోభాయాత్రను ప్రారంభిస్తున్న బీజేపీ మహిళా మోర్చా జాతీయ సభ్యురాలు షబానా


నందికొట్కూరులో సీతారాముల వేషధారణలో చిన్నారులు


నందికొట్కూరులో నిరాశ్రయులకు అన్నం వడ్డిస్తున్న మున్సిపల్ చైర్మన్ దాసి సుధాకర్‌రెడ్డి

● రామనామంతో మారుమోగిన వెలుగోడు

వెలుగోడు: అయోధ్యలో శ్రీరామ జన్మభూమి మందిరం రామ్ లల్లా ప్రాణ ప్రతిష్ఠ మహోత్సవాన్ని పురస్కరించుకొని మండలంలో పలు ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించారు. ఉదయం పట్టణంలో పురవీధుల వెంట బైక్ ర్యాలీ, డీజే సందడితో ప్రదర్శన చేపట్టారు. అయోధ్యలో జరుగుతున్న రామ మందిరం ప్రతిష్ఠ మహోత్సవ కార్యక్రమాన్ని భక్తులు వీక్షించేందుకు ఆర్యవైశ్యుల ఆధ్వర్యంలో పొట్టి శ్రీరాములు సెంటర్, పట్టణ శివారులో అక్షయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఎల్ఈడి స్క్రీన్ ద్వారా ప్రత్యక్ష ప్రసారం ఏర్పాటు చేశారు. పట్టణ శివారులోని లక్ష్మీ ప్రసన్న వెంకటేశ్వరస్వామి ఆలయ సమీపంలో కష్టార్జునరెడ్డి, పార్థసారధిరెడ్డిల సారధ్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నదాన


వెలుగోడు పట్టణంలో బైక్ ర్యాలీ

కార్యక్రమం ఏర్పాటు చేశారు. వెంకటేశ్వరస్వామి ఆలయంలో సాయంత్రం లక్ష దీపోత్సవం వైభవంగా నిర్వహించారు. ఆలయ కమిటీ చైర్మన్ బళ్లాని వెంకట సత్యనారాయణ ఆధ్వర్యంలో కరసేవకులు ఐదుగురుని సన్మానించారు. కార్యక్రమాల్లో సర్పంచ్ వేల్పుల జయపాల్, ఎంపీపీ లాలం రమేష్, వైఎస్సార్‌సీపీ మండల కార్యదర్శి కే. రామ్మోహన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

● దేవాలయాల్లో ప్రత్యేక పూజలు

పగిడ్యాల: అయోధ్య రామమందిరంలో బాలరాముని విగ్రహ ప్రతిష్ఠ నేపథ్యంలో మండలంలోని అన్ని దేవాలయాల్లో నిర్వహించిన ప్రత్యేక పూజల్లో మహిళలు అధిక సంఖ్యలో తరలి రావడం విశేషం. వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ నాయకులు డాక్టర్ బైరెడ్డి మల్లికార్జునరెడ్డి పాత ముచ్చుమర్రి శాంభవి సహిత సంగమేశ్వరస్వామి ఆలయంలో శ్రీరాముని, సీతాదేవి ఉత్సవ మూర్తులకు అభిషేకం, అష్టోత్తర పూజలు జరిపించి భక్తిని చాటుకున్నారు. అలాగే నెహ్రూనగర్ ఆంజనేయస్వామి, రాములవారి దేవాలయం వద్ద అయోధ్య రాముని విగ్రహ ప్రతిష్ఠ ప్రత్యక్ష ప్రసారాన్ని భక్తుల వీక్షణం కోసం ఎల్ఈడీ స్క్రీన్‌ను ఏర్పాటు చేసి తిలకించారు. ప్రతి హిందువు ఇంటింపై జై శ్రీరామ నినాదంతో కూడిన కాషాయ జెండాలను ఏర్పాటు


పాతముచ్చుమర్రిలో పూజల్లో పాల్గొన్న డాక్టర్ బైరెడ్డి మల్లికార్జునరెడ్డి

చేసి హిందువుల ఐక్యతను చాటారు. పగిడ్యాల చెన్నకేశవ స్వామి దేవాలయంలో శ్రీరాముడు, సీతాదేవీ ఉత్సవ విగ్రహాలకు అభిషేక పూజలు జరిపించారు. ఎం.ఎస్. ఘణపురం, తూర్పు, పడమర ప్రాతకోట, లక్ష్మాపురం, సంకిరేణిపల్లె, ఆంజనేయనగర్, కొత్త పాలమర్రి గ్రామాల్లోని ఆలయాల్లో భక్తులు విశేష పూజలు చేశారు.


యర్రగూడూరు గ్రామంలో నిర్వహిస్తున్న సీతారాముల కల్యాణ మహోత్సవం

జగనన్న పాలనలో సంతోషంగా ప్రజలు


రామాలయంలో ప్రత్యేక పూజలు చేస్తున్న బైరెడ్డి సిద్ధార్థరెడ్డి

నందికొట్కూరు: రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో రాష్ట్ర ప్రజలందరూ సంతోషంగా ఉన్నారని రాష్ట్ర శాప్ చైర్మన్, యువజన విభాగం రాష్ట్ర అధ్యక్షులు బైరెడ్డి సిద్ధార్థరెడ్డి అన్నారు. సోమవారం పట్టణంలోని మార్కెట్ యార్డులో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. సీఎం వైఎస్ జగనన్న అందిస్తున్న సంక్షేమ పథకాలతో అన్ని వర్గాల ప్రజలు సుభిక్షంగా ఉన్నారని చెప్పారు. చంద్రబాబు పాలనలో బడుగు బలహీన వర్గాలు చాలా వెనుకబడ్డారన్నారు. బాబు బీసీలను అడుగడుగునా అవమానించారని, దళితులపై దాడులు జరిగాయని గుర్తు చేశారు. అనంతరం బాలరాముడి విగ్రహ ప్రాణప్రతిష్ఠ కార్యక్రమం సందర్భంగా రాజా వీధిలోని రామాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయంలో దీపాలు వెలగించారు. సమావేశంలో మున్సిపల్ చైర్మన్ దాసి సుధాకర్‌రెడ్డి, జెడ్పీటీసీ సోమల సుధాకర్‌రెడ్డి, కౌన్సిలర్లు, లాలు, చిన్నరాజు, వైఎస్సార్‌సీపీ పట్టణ అధ్యక్షుడు మన్సూర్, నాయకులు శివరామకృష్ణారెడ్డి, శ్రీకాంత్, అబుబక్కర్, ఆర్టీసీ బాబు తదితరులు పాల్గొన్నారు.

పట్టణంలో బోర్లకు మరమ్మతులు

ఆత్మకూరు: వేసవిని దృష్టిలో ఉంచుకుని పట్టణంలోని బోర్లకు మరమ్మతులు చేయిస్తున్నట్లు మున్సిపల్ చైర్‌పర్సన్ ఆసియామారూఫ్, కో ఆప్షన్ సభ్యుడు రషీద్ తెలిపారు. సోమవారం పట్టణంలోని అన్ని వార్డుల్లో బోర్లకు మరమ్మతులు చేశారు. వారు మాట్లాడుతూ 15వ వార్డు పరిధిలో పైప్‌లైన్ లీకేజీ కారణంగా నీరు వృథాగా పోతుండటంతో, పైప్‌లైన్ మరమ్మతులు చేస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్లు కలిముల్లా, మోతుల్లా, వైఎస్సార్‌సీపీ నాయకులు తిమోతి, శ్రీనివాసరెడ్డి, రఫీక్ పాల్గొన్నారు.


బోరుకు మరమ్మతులు చేయిస్తున్న కో ఆప్షన్ సభ్యులు రషీద్

పశుగ్రాసం దగ్ధం

పగిడ్యాల: ముచ్చుమర్రి పోలీస్ స్టేషన్ పరిధిలోని లక్ష్మాపురం గ్రామంలో గుర్తుతెలియని వ్యక్తులు నిప్పంటించడంతో సోమవారం మూడు గడ్డవాములు దగ్ధమయ్యాయి. అయోధ్య బాలరాముని విగ్రహ ప్రతిష్ఠ నేపథ్యంలో గ్రామ ప్రజలందరూ స్థానిక శివాలయంలో జరిగే అభిషేక పూజల్లో పాల్గొన్నారు. ఆ సమయంలో గ్రామానికి చెందిన చంద్ర, బుజ్జీల గడ్డివాములకు నిప్పంటించారు. గుర్తించిన స్థానికులు కర్నూలు అగ్నిమాపక కేంద్రానికి సమాచారం ఇచ్చారు. సమాచారం అందుకున్నా అగ్నిమాపక సిబ్బంది ప్రమాద స్థలానికి చేరుకుని గ్రామస్తుల సహకారంతో మంటలను ఆర్పి వేశారు. ప్రమాదంలో దాదాపు రూ.లక్ష మేరకు ఆస్తినష్టం వాటిల్లినట్లు బాధితులు వాపోయారు.

మహాశివునికి జలాభిషేకం

ఆత్మకూరు: పట్టణంలోని శివాలయంలో సోమవారం మహాశివునికి జలాభిషేకం కార్యక్రమం నిర్వహించారు. అనంతరం స్వామి, శ్రీపార్వతిమాతకు కుంకుమార్చనలు ప్రత్యేక పూజలు జరిపించారు. శివపార్వతులకు ప్రత్యేకంగా అలంకరించిన పల్లకీలో ఆశీనులు గావించి గ్రామోత్సవం చేపట్టారు.

మల్లన్న సేవలో బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు

శ్రీశైలంటెంపుల్: శ్రీశైల శ్రీభ్రమరాంబామల్లికార్జునస్వామివార్లను ఆంధ్రప్రదేశ్ బీజేపీ అధ్యక్షులు దగ్గుపాటి పురందేశ్వరి సోమవారం దర్శించుకున్నారు. వీరికి ప్రధానాలయ రాజగోపురం వద్ద దేవస్థానం అధికారులు, అర్చకులు ఆలయ మర్యాదలతో ఆహ్వానం పలికారు. అనంతరం వీరు స్వామివారికి రుద్రాభిషేకం, అమ్మవారికి కుంకుమార్చన తదితర ప్రత్యేక పూజలు నిర్వహించుకున్నారు. అనంతరం అమ్మవారి ఆశీర్వచన మండపంలో అర్చకవేద పండితులు ఆశీర్వచనాలు పలుకగా, అధికారులు స్వామివార్ల శేషవస్త్రాలు, జ్ఞాపిక, లడ్డూప్రసాదాలను అందజేశారు. అనంతరం శ్రీశైలదేవస్థానం ఆధ్వర్యంలో ఆలయ దక్షిణ మాడ వీధిలోని కళావేదికపై ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ఎల్ఈడీ స్క్రీన్‌పై అయోధ్యలో జరుగుతున్న శ్రీరాముని బాలప్రతిష్ఠాపన కార్యక్రమాన్ని తిలకించారు.

28లోగా కుల గణన పూర్తి చేయాలి

జూపాడుబంగ్లా: కులగణన సర్వేను వలంటీర్లు వేగవంతం చేసి ఈనెల 28లోగా పూర్తిచేయాలని ఎంపీడీఓ నూర్జహాన్, ఈఓపీఆర్డీ మధుమోహన చక్రవర్తి ఆదేశించారు. సోమవారం మండలంలోని తరిగోపుల గ్రామంలో జరుగుతున్న కులగణన సర్వేను ఆయన పరిశీలించారు.

నియోజకవర్గ అభివృద్ధికి కృషి

కొత్తపల్లి: అందరి సహకారంతో నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తానని వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ సమన్వయ కర్త డాక్టర్ దారా సుధీర్ అన్నారు. మండలంలోని పవిత్ర పుణ్యక్షేత్రాలైన సంగమేశ్వరాలయం, కొలనుభారతి దేవి ఆలయాలను కుటుంబ సమేతంగా సోమవారం దర్శించుకున్నారు. ముందుగా సంగమేశ్వరం చేరుకొని అక్కడ వేపదారు శివలింగానికి అభిషేకాలు, అర్చనలు, మంగళహారతులు వంటి విశేష పూజా కార్యక్రమాలు నిర్వహించుకున్నారు. ఆలయ పురోహితులు తెలకపల్లి రఘురామ శర్మ ఆలయ చరిత్రను వారికి వివరించారు. అనంతరం కొలనుభారతి దేవి ఆలయాన్ని చేరుకొని అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. సప్తశివాలయాలను సందర్శించి పూజాక్రతువులు చేసుకున్నారు. పార్టీ నాయకులు కొలనుభారతిదేవి అమ్మవారి చిత్రపటాన్ని బహూకరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తమపై నమ్మకం ఉంచి నియోజకవర్గ బాధ్యతలు అప్పగించిన ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డికి, శాప్ చైర్మన్ బైరెడ్డి సిద్ధార్థరెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. నియోజకవర్గంలోని వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులందరితో మమేకమై పనిచేస్తానన్నారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ సోమల సుధాకర్ రెడ్డి, నాగంపల్లి సొసైటీ చైర్మన్ గౌరు జనార్దన్ రెడ్డి, వైస్ ఎంపీపీ సింగారం వెంకటరమణ(రంగ), కో-ఆప్టెడ్ మెంబర్ మహమ్మద్ గౌస్, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ కె.సుధాకర్‌రెడ్డి, ఎర్రమఠం సర్పంచు బాల ఎల్లయ్య, ఎంపీటీసీ సోమల ప్రవంతి తదితరులు పాల్గొన్నారు.


సంగమేశ్వరంలో వేపదారు శివలింగానికి పూజలు చేస్తున్న డాక్టర్ సుధీర్ దంపతులు

పశు వైద్యానికి పెద్ద పీట

నందికొట్కూరు: రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం పశు వైద్యానికి పెద్ద పీట వేసిందని మార్కెట్ యార్డు చైర్‌పర్సన్ షేక్ రహత్ అన్నారు. పట్టణంలోని మార్కెట్ యార్డులో సోమవారం పశువుల సంతకు వచ్చిన జంతువుల కోసం వైద్య శిబిరం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ నిండు గర్భంతో ఉన్న గేదలు మార్కెట్ యార్డులో జరిగే పశువుల సంతలోనే ప్రసవించడంతో ఇబ్బందులు పడుతున్నాయన్నారు. వాహనాల్లో ఎక్కించేటప్పుడు, దించే సమయంలో పశువులకు కాళ్లు విరగడం, గాయాలు కావడం జరుగుతుందని చెప్పారు. సంత జరిగే ప్రతి సోమవారం పశు వైద్య శిబిరం ఏర్పాటు చేస్తే జంతువులకు వెంటనే వైద్య చికిత్సలు అందించవచ్చన్నారు. మున్సిపల్ చైర్మన్ దాసి సుధాకర్‌రెడ్డి మాట్లాడుతూ రైతులు వైఎస్సార్ సంచార పశువైద్య సేవలను ఉపయోగించుకోవాలని కోరారు. కార్యక్రమంలో పశువైద్యాధికారి ఎస్ఎండీ ఇలియాజ్, ఎండీ ఇర్ఫాన్, కేజియా, మార్కెట్ యార్డు డైరెక్టర్లు రాముడు, ఉస్మాన్, జలీల్ తదితరులు పాల్గొన్నారు.



పశు వైద్య శిబిరాన్ని ప్రారంభిస్తున్న మార్కెట్ యార్కెట్ యార్డు చైర్‌ఫర్సన్ షేక్ రహత్

ఆదేశాలు ధిక్కరించిన వారి తొలగింపునకు ఆదేశాలు

నందికొట్కూరు: ప్రభుత్వ ఆదేశాలను ధిక్కరించి విధులకు హాజరు కానీ అంగన్‌వాడీలను తొలగించేందుకు ప్రభుత్వ ఆదేశాలు జారీ అయినట్లు ఐసీడీఎస్ సీడీపీఓ కోటేశ్వరమ్మ తెలిపారు. సోమవారం పట్టణంలోని ఐసీడీఎస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లా అధికారులకు నివేదిక అందించడం జరిగిందన్నారు. నియోజకవర్గంలోని 285 సెంటర్లకు గాను 52 మంది అంగన్‌వాడీ వర్కర్లు, 46 మంది ఆయాలు ప్రభుత్వ ఆదేశాల మేరకు విధులకు హాజరయ్యారని చెప్పారు. 233 మంది వర్కర్లు, 239 ఆయాలు ప్రభుత్వ ఆదేశాలను ధిక్కరించారని తెలిపారు.

మండలాల వారీగా వివరాలు..

నందికొట్కూరు పట్టణ, మండలంలో 72 అంగన్‌వాడీ సెంటర్లకు గాను 9, 19, 20, 27 అంగన్‌వాడీల వర్కర్లు, 15, 27 ఆయాలు విధులకు హాజరు కాగా మిగత వారు ప్రభుత్వ ఆదేశాలను ధిక్కరించారని తెలిపారు. మిడుతూరు మండల పరిధిలోని 43 అంగన్‌వాడీ కేంద్రాల వర్కర్లు, ఆయాలు విధులకు హాజరయ్యారని చెప్పారు. జూపాడుబంగ్లా మండలంలో 38, పగిడ్యాల 34 అంగన్‌వాడీ కేంద్రాలకు ఒక్కరూ కూడా హాజరు కాలేదన్నారు. పాములపాడు మండలంలో 51 కేంద్రాలకు గాను కొత్త బానకచర్ల-01, 02 అంగన్‌వాడీ కేంద్రాల వర్కర్లు, ఆయాలు మాత్రమే హాజరయ్యారని, మిగత కేంద్రాల వారు హాజరు కాలేదని వివరించారు. కొత్తపల్లి మండలంలోని 41 అంగన్‌వాడీ కేంద్రాలు, మినీ అంగన్‌వాడీ కేంద్రాలు-06కు గాను పెద్ద గుమ్మాడాపురం అంగన్‌వాడీ సెంటర్‌కు వర్కరు, ఆయా, గుమ్మాడాపురం మినీ అంగన్‌వాడీ కి వర్కరు, కొత్తపల్లి మండల కేంద్రంలోని వర్కరు, బండినాయుని పాలెం అంగన్‌వాడీ సెంటర్‌కు వర్క రు, ఆయా విధులకు హాజరైనట్లు వెల్లడించారు.


మాట్లాడుతున్న సీడీపీఓ కోటేశ్వరమ్మ

అక్రమ మద్యం పట్టివేత

పగిడ్యాల: అక్రమంగా తరలిస్తున్న మద్యాన్ని పట్టుకున్నట్లు ముచ్చుమర్రి ఎస్ఐ ఆర్. జయశేఖర్ వెల్లడించారు. సోమవారం లక్ష్మాపురం గ్రామ శివారులోని సురేష్‌రెడ్డి ఇంటి వద్ద వాహనాల తనిఖీ చేస్తుండగా ఎస్. ఘణపురం గ్రామానికి చెందిన నన్నూరు నరసింహులు, షేక్ గఫూర్‌మియ్య ఏపీ21ఏ ఏక్యూ5657 నంబరు గల బైక్‌పై తరలిస్తున్న (180 ఎంఎల్) 55 మద్యం బాటిళ్లను, బైక్‌ను సీజ్ చేశామని తెలిపారు. ఇద్దరు నిందితులపై కేసు నమోదు చేసి అరెస్ట్ చేశామని చెప్పారు.

నేటి నుంచి నియోజకవర్గ స్థాయి 'ఆడుదాం..ఆంధ్ర'

నందికొట్కూరు: ఈ నెల 24వ తేదీ నుంచి 29వ తేదీ వరకు నియోజకవర్గ స్థాయి ఆడుదాం..ఆంధ్ర పోటీలు నిర్వహిస్తునట్లు మున్సిపల్ చైర్మన్ దాసి సుధాకర్‌రెడ్డి తెలిపారు. సోమవారం పట్టణంలోని గవర్నమెంట్ హైస్కూల్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. క్రికెట్, కబడ్డీ పోటీలు గవర్నమెంట్ జూనియర్ కళాశాల మైదానంలో, షటిల్ బ్యాడ్మింటన్ ఇండోర్ స్టేడియం, గ్రౌండ్‌లో నిర్వహిస్తునట్లు చెప్పారు. సమావేశంలో మున్సిపల్ కమిషనర్ కిషోర్, ఎంపీడీఓ శోభారాణి, హెచ్ఎం రామిరెడ్డి, శాప్ జిల్లా కో ఆర్డినేటర్లు రవికుమార్, శ్రీనాథ్, నియోజకవర్గ కో ఆర్డినేటర్ డోరతి, మండలాల కో ఆర్డినేటర్లు వీరన్న, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.